# హృదయం

**ఓ సాయి!**

ఓ సాయి! నా హృదయం కఠినమై గడ్డకట్టి ఎండిపోయినప్పుడు, నువ్వు వొచ్చి కరుణావర్షంతో నన్ను తడిపెయ్యి, నాలోంచి జీవన
మాధుర్యం తొలగిపోయినప్పుడు పాట వెల్లువలతో వొచ్చి నన్ను ముంచెయ్యి.

దివినుంచి నన్ను మూసేసి అన్నివేపులా కార్యకలాపం తనరొదని రేపినప్పుడు, మౌనదేవతా, నాకు శాంతి విశ్రాంతుల్నియ్యి.

నా దరిద్ర హృదయం ఓ మూల ముడుచుకుని కూచున్నప్పుడు, ప్రభో నా తలుపు పగలగొట్టి, రాజలాంఛనాలతో లోన ప్రవేశించు.

మాయతో, దుమ్ముతో కాంక్ష మనసుని గుడ్డిచేసినప్పుడు, ఓ పవిత్రమూర్తీ, నిర్నిద్రేశ్వరా, నీ ఉరుములతో మెరుపులతో కదలిరా!

బీటలు వారిన నా హృదయంలో చాలాకాలం నించి వర్షం వెనక పడింది. ఆకాశపు టంచులు భయంకరమై, నగ్నంగా మెరుస్తున్నాయి.

మెత్తని మబ్బు తరకైనా కనిపించదు. చల్లని దూరపు జల్లు జాడైనా ఏమూలా లేదు.

నీ కదే ఇష్టమయితే మృత్యువు వలె నల్లనైన నీ ఉగ్ర జంఝూ వర్షాన్ని పంపించి,

మెరుపు కొరడాలతో ఆకాశాన్ని ఈ మూలనించి ఆ మూలకి మేల్కొలుపు.

ఏమైనా సరే, భరించరాని నిరాశతో నా హృదయాన్ని మండించెపదునై,

క్రూరమై, కదలక నిశ్శబ్దంగా అంతటా కమ్ముకున్న ఈ అగ్నిని ప్రభో, వెనక్కి పిలు.

తండ్రి ఆగ్రహించిన రోజున తల్లి కన్నీటి చూపువంటి నీ అనుగ్రహమేఘాన్ని పైనించి నా మీదకి వంగనీ.


**ఆహ్వానం**

## శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు,

**సెక్టారు-8, ఉక్కునగరము, విశాఖపట్నము - 32.**

**2010 ఆగష్టు 25 మరియు 26 వ తేదీలలో జరిగే**

## "షోడశ (16వ) పాదుకామహోత్సవము"

సందర్భంగా ఉక్కునగరమునకు విచ్చేయుచున్న **శ్రీ శిరిడీ సాయిబాబా పాదుకలు, కఫ్నీ** మరియు శ్రీ అక్కల్‌కోట స్వామి, శ్రీ తాజుద్దీన్ బాబా పాదుకలతోపాటు అనేకమంది మహాత్ముల, అవధూతల, దత్తావతారుల పాదుకలను దర్శించుకొనుటకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనటానికి అందరికీ ఇదే మా హృదయపూర్వక ఆహ్వానము

**వేదిక :**
**శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు, (ద్వారకామాయి-సత్సంగ మందిరం),**
**206/ఎ, సెక్టర్-8, ఉక్కునగరం, విశాఖపట్నం - 530 032.**

పాదుకామహోత్సవము సందర్భముగా పేద విద్యార్థులకు వస్త్ర బహూకరణ మరియు వివిధ సేవా కార్యక్రమములు నిర్వహించబడును.

-: ముఖ్య గమనిక :-
శ్రావణ పౌర్ణమి సందర్భంగా నర్సీపట్నంలోని శ్రీ పాకలపాటి గురువుగారి ఆశ్రమం నందు తేది 24-8-2010 మంగళవారం పాదుకా మహోత్సవం జరుపబడును.

నిర్వహణ : **శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు**
సెక్టర్-8, క్వార్టరు నెం. 206/ఎ, ఉక్కునగరము,
విశాఖపట్నం-500 032. ఫోన్ : 0891-2510817
సెల్ : 98496 45224, 9490812114